కథ

# నెలపొడుపు

-బాహా శివకోటి

"ఓపెనింగ్ 'జీరో' వచ్చింది" అని రహస్యంగా చెప్పాడు గోపాలం.

"క్లోజింగ్?" అడిగాడు రంగ.

"తొమ్మిది".

"హమ్మయ్య! పెట్టిందన్నా వస్తది. కాసింది మూడూ- తొమ్మిది. ఓపెనింగ్ పోయింది గదా అనుకుంటూ రంగాజమ్మ టీ బంకు (బ్రాకెట్టు సెంటరు) దగ్గరకు నడిచాడు. బంకు మూసేస్తున్నారు. రంగాజమ్మ గాలి కోసం బయట నిలబడి వున్నది. అటుగా వస్తున్న రంగని గమనించి-

"ఇంకా గూటికి చేరలేదేమిటీ?" అంది.

"క్లోజింగ్ తొమ్మిదట గద! బాగుందా యాపారం?" అడిగాడు దగ్గరగా వచ్చి.

'బాగున్నా, లేకున్నా చేస్తూ పోవాలగద! అప్పడే నిలుస్తది యాపారం" అంది ఏదో ధర్మ సూక్ష్మాన్ని అప్పనంగా తెలిపినంత ఇదిగ. ఆనక అందంగా నవ్వింది. నవ్వినప్పడు బుగ్గ పైన తమాషాగా సొట్ట పడి మరీ అందంగ మెరిసిపోతది. కాసింత రంగు, కోల ముఖం. ముదరబోతున్న దోరతనం. నాటు నుంచి మారిన నీటు రకం. ఖారా కిళ్ళీతో ముదర పండినట్టుగా అనిపించే పెదాలూ - నిజానికి దాన్ని చూస్తూనే ఆడేస్తుంటారు అనేకమంది. రంగాజమ్మ చూశాక ఆడకపోతే బావుండదని ఆడతారు. ఎట్టాగయితేం కంపెనీ ఝూమ్మని సాగుతున్నది. అదృష్టాన్ని పరీక్షించుకొనేవారు ఎక్కువవుతూనే వున్నారు.

"నన్ను వాటా కలవమంటివి. యాపారం మొదలయి ఎనిమిది నెలలాయె! నీ పిలుపు రాదాయె!" అన్నాడు 'రంగ' నిష్ఠూరంగా చూస్తూ.

"ఈ యాపారం ఎవరిది? నీది కాదా?" అంది జారిన పైటను సరిచేసుకుంటూ ఓ అడుగు దగ్గరయి-

"నా కట్టాంటి తేడాలే నప్పవు" అంది అదోలా చూస్తూ. పైట సరి చేసుకుంటున్న రంగాజమ్మ అవయవాల పొంపు అరకొరగ కనిపించడంతో-

'చిలక్కొట్టిన జాంపండీ ముండ. ఫ్యాను గాలికి కసి గందకుండ చూసుకొంటంది' అనుకున్నాడు రంగ మనసులో.

ఒకనాడు రంగ ఎదురుగ చెన్నప్ప రంగాజమ్మ జబ్బ పట్టుకొని బజార్లోకి లాక్కొచ్చి "రంకు ముండా! ఎన్ని వుస్తెలు తెంపుతావే! పసి పోరడికి మందులు కొనక్కరమ్మని వాని చెల్లెలు నల్లపూసల గొలుసిస్తే దాన్నమ్మి మందులు తేక నీ బ్రాకెట్టుకు కట్టె! కట్టిన అంకె తప్పె! వాడు ఇంటి ముఖం చూపలేక చెరువుల దూకి చచ్చె! ఈడి చావుకు ముందే మందులు లేక పోరడు జచ్చె! ఇట్టాటి కూడు ఎట్టా అరుగుతదే! ఓ సారీ గుర్తే రాదు. ఇట్టినే సంపాదించి, సంపాదించి, అందరూ వుండి 'నా' అనెటోడు దొరక్క వురుగులు పడి చచ్చిండు. నీ 'కత' అట్టనే ముగుస్తది. ఆ!" అని శాపనార్థాలు పెట్టి ఏడుస్తూ వెనక్కి మళ్ళినోణ్ణి ప్రక్కనున్న రంగ నాల్గు ఉతికి ఎత్తి మురికి కాలవల పడేసిండు. రంగాజమ్మ వారించింది. వీరుణ్ణి చూసినట్టుగ చూసింది. మందలించింది. లోనకు తీసుకెళ్ళి 'శహబాష్' అని భుజం చరిచి, అరకాయ నాటు సరుకిచ్చి, కోడి తొడల్నిచ్చి, ఆ అడ్డాలోని చింత పిక్క లాంటి గట్టి గుంటను పక్కలోకి పంపింది. దెబ్బలు తిన్నోడ్ని ఆరెంపీ ఆచారి వద్దకు పంపి వైద్యం చేయించింది.

ఒక తూరి చాణ సంతోషంలో వున్నప్పడు రంగాజమ్మ భుజం పైన చేయి వేశాడు రంగ. ఒంటరిగ ఉంది గవక 'ప్రేమ' గనే చూసింది. భుజాన ఉన్న చేతిని కదపలేదు. పైగా కొంచెం దగ్గరకు జరిగింది. సిగ్గు పడ్డట్టు తల దించుకొని-

"రంగా! నేనూ ఆడదాన్నే! మగాడు కనపడితే దగ్గరవ్వాలనే అనిపిస్తది. సుఖపడాలనిపిస్తది. మేరీ నిన్నూ, నీ అభిమానాన్నీ, నీకు నాపై వున్న కోరికనూ నీ కంళ్ళలో చూశాక- నీ చేతుల్లోనే చచ్చిపోవాలనిపిస్తది" అని ఆగి "రంగా! ఒక్క కలయికతో ఇద్దరం ఒక్కటయ్యేమాట ఎంత నిజమైనా నాపైన, నా శరీరం పైన నీకు హక్కు ఏర్పడతది! అది నా పనికి ఆటంకమవుతది. ఆపైన రంగాజమ్మ నీ పెళ్ళాంగనో, ముండగనో దిగిపోతది! జనానికి నువ్వు కనిపిస్తవు రంగాజమ్మ మగడిగ లేదా ముండడిగా. ఇక నేను కనిపించను" అంటూ బుగ్గ సొట్టలు పడేలా మత్తుగ, కోరికగ చూసి - చిరు "రంగా నాకు కోరిక కల్గినప్పడు ఎదురుపడి నన్నలరించి, తనువూ, మనసూ పరవశింపజేసినా ఆ తరువాత వాడు బ్రతికుండటం నాకిష్టముండదు. ఆనక వాడు చూపే అధికారాన్నీ, చనువునూ నేనుగ భరించలేను" అంటుండగనే-


రంగకి ఒళ్ళు చలికట్టై పడింది. రంగాజమ్మ భుజంపై కోరికతో వేసిన చేతిని బల్లి పడ్డట్టు విదిలించుకుంటూ తీసేసుకున్నాడు. రంగాజమ్మ వైపు చూశాడు. ఆమె ముకాన నవ్వు ముద్ర చెదరలేదు. ఆత్మీయతా, ఆప్యాయతా చెడలేదు. కానీ రంగ అక్కడ అర క్షణం నిలబడలేక పోయాడు. నిప్పలపై ఉన్నట్టుగ అనిపించింది. వేగంగ బయట కొచ్చాడు. రోడ్డు దాటి మునలయ్య సారా కొట్లో దూరి ఒకటి..రెండు..నాల్గు..ఆరు పొట్లాలు వరసగ ఆగక కొరికి అంగిట్లో పోసుకున్నాడు. అయినా శరీరం అదుపుకు రాలేదు. అసలీ రంగాజమ్మ ఏంటి? అన్న ఆలోచన తలను వదల లేదు. దారి దొరకనూ లేదు. మరో రెండు పొట్లాలు త్రాగాడు. నెమ్మదిగా లేచి గుడిసె వైపు నడిచాడు. అప్పలమ్మ అప్పడే గుడిసె తడిక తీస్తూ కంటపడ్డది. మాంచి ఒగరైన గుంటే ఇది. లోగా రెండు సార్లు దాన్ని కలవాలనిపించింది. వరస కుదరలేదు. ఇదివ్వడు మగడి కోసం గాలం చేత్తో పట్టుకుని 'వేట'లో వుంది. గోర రంగే అయినా ఎత్తు పల్లాలు మట్టసంగ ఉండి అట్టాగే చూడాలనిపిస్తది. మాట తీరు రంజుగుండి కళ్ళలో కోరిక కనిపించుతుంటది.

"అప్పలమ్మా!" అని పిలిచాడు ఆగి.

"నువ్వా! మామా!" అంది తడిక లోనకు నెట్టి అడుగు గదిపి.

"నీ కాడికే వత్తన్న!" అని నవ్వుతూ నడిచిండు.

"రంగాజమ్మ ఒగ్గేసిందేటి?"అంది బెట్టుగ నవ్వుతూనే.



"అదసలెవ్వడు పక్క ఎక్కనిచ్చింది? మనసే కాంది కలవడం, ఒగ్గేయడమేందే? పిచ్చి మొకమా!" అని భుజంపై చెయ్యేశాడు కళ్ళలోకి చూసింది.

"ఊదివ నివ్వ కణికల్లాగున్నాయి రంగ కళ్ళు.

"మనువాడతవు గద!" అంది పైట జార్చి రవిక ముడి సరిచేసుకుంటూ.

అప్పలమ్మ అందాలు కండ్లబడ్డయి రంగకి. అబ్బ దీనవ్వ! అనిపించింది. అంతే అమాంతం ఎత్తుకొని గుడిసె లోనికి అడుగేసి తడికను వెనక్కి తన్ని ముద్దులతో ముంచెత్తుతూ ఎల్లికిలా పడి ఉన్ని నులకమంచంపై పడేసి అట్టగే అణచిపట్టాడు.

"ఏందిర మామా!ఎవరన్నా చూత్తారు" అని గింజుకుంది బెట్టుగ.

"ఈ పొద్దు ఈడ సెటిలైపోవటమే! నువ్వంటే మాలావు మోజుగుండే. ఏదన్న ఉంటే ఆనక చెవుదువు గాని" అంటూనే ఊపిరి సలపకుండ చేశాడు అప్పలమ్మను.

ఇద్దరికీ అంటు మాలిన అలుపొచ్చింది గుర కొయ్య వేళకు. రంగాజమ్మ పైన పెరిగిన 'కసి' ఈడ కొంత తీరినట్టు ఒళ్ళు తేలికనిపించింది రంగకి. రగిలిన మంటన సుఖం కంటే కసీ, దుడుకూ కనవడింది అప్పలమ్మకు. 'ఇట్టా రంగా జమ్మతో ఆదుకోవాల' అనుకున్నాడు. అంతటితో ఆగక దాని కదువున బుల్లి రంగడ్నేయాల. దాన్ని కుక్కను చేసి ఆడించాల!' అనుకుంటూ లేచి నడచిందు.

'అరె ఇంత ఆబగ వచ్చి కసిగ కలిసి మాటా మందలింవూ లేక పోతాడేంది? అసలేంది వీడు?' అనుకుంటూ లేచింది అప్పలమ్మ. మోచెయ్యీ, నడుమూ 'తీపు' అనిపించి 'మొరటెదవ'వీడు! అనుకుంది మురిపెంగ. చీర సరి చేసుకునేందుకు నడుం పైకి చేయి పోనిచ్చింది మెడ నుంచి పిర్రల దాకా నులక అరవళ్ళు. చేత్తో వాటిని సర్దుకుంటుంటే సంబరంలో ఒళ్ళు గాలిల తేలింది. గబగబ తడిక దాటి చూసింది. రంగ కనవడ లేదు. జరిగిందంతా 'నెలపొడుపల్లే' కనుమరుగై కనిపించింది. కనవడినప్పటి నెలపొడుపే గుండె నింపింది.

